TO :

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

"Registered" VSP / 142 / 2018 - 2020

RNI APTEL / 2006 / 17980

Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి :13 Vol | సంచిక : 3 No | 2018 సెప్టెంబర్ 16-30 September | పేజీలు : 8 Pages | వెల : ₹ 5 Rs

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM

Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040


● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu

ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store

Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

## కరుణా సంపన్నుడు





దేవుడు 'కరణా సంపన్నుడు' అంటే ఆస్తికులకు ఆక్షేపణీయంగాదు. మనుషుల బతుకుల్లో.. ఆపదల్లో.. అక్కర్లలో ఆదుకునే వారిని దేవుడు అనుట పరిపాటి. మనమనేక సార్లు ఆ మాటలు వినే ఉంటాం. అత్యధికుల బతుకుల్లో ఇది నిరూపణయ్యే అంశం. దేవుని నమ్మిన, పూజిస్తున్న వారందరు తమ బతుకున ఏదో ఓసారి.. ఎప్పుడో ఒకప్పుడు తమను ఆదుకునే వారిని దేవుడనుట వినుండని వారుంటారంటే అది అంత నమ్మదగిందిగా అన్పించదు. అవునో కాదో ఆలోచించండి!


లోకాన కరుణ కలిగి జీవిస్తున్న వారెందరో ఉన్నారు. అనేక సందర్భాల్లో మనం కూడా ఇతరులకు అలా కనబడే ఉంటాం. మనకూ ఇతరులెందరో అట్టి వారిగా కనబడక మానరు. అందుక్కాణం – మన బతుకున జరిగే సంభవాలు.. తదనంతరం జరిగే పరిణామాలు. ఎవరు ఎవరి యెడలైనా కరుణ చూపేది ఆ యా సందర్భాల్లోనే! కరుణను సుసంపన్నంగా కలిగి జీవితాంతం దాన్ని చూపగలిగినవారు బహు అరుదనే పెద్దలంటుంటారు. అలాంటి వారు ఉండుట అసాధ్యమన్న వారూ లేకపోలేదు. కాని, ఆ అసాధ్యాన్ని తన బతుకున సుసాధ్యంజేసి లోకానికి చూపిన మార్గదర్శి యేసుక్రీస్తు అని పరిశుద్ధ గ్రంథంలోగల ఆయన చరిత్ర తెలుపుతుంది. దాన్నెవరు కాదన్నాలన్నా ఆయన గురించి రాయబడిన పరిశుద్ధ గ్రంథంలోగల నాలుగు సువార్తలు చదవాలి. 2లో



ఉత్తమ గుణాల వల్ల మనిషి ఉన్నతుడు అవుతాడు కాని ఉన్నత పదవివల్ల కాదు.
డా.చాగంటి కోటేశ్వరరావు




బోధకులెవరైనా సరే, తాము చెప్పింది చేసే వారుగా ఉండాలి.
- గుళ్లపల్లి మోజెస్ చౌదరి, హైద్రాబాద్



పని చేసి జీతం అడగొచ్చు అప్పు ఇచ్చి వడ్డీ అడగొచ్చు కానీ, హెల్ప్ చేసి థ్యాంక్స్ అడగకూడదు.
వెంకటేష్
'నువ్వునాకు నచ్చావ్' చిత్రంలో




**బిషప్ డా.కె. జాన్ దేవదాస్ గారు 'ప్రశ్నలు - జవాబులు' శీర్షికన గత 'క్రైస్తవనాడు'ల్లో ప్రచురించబడిన ప్రశ్నలపై జవాబుల కోసం అనేకులు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యక్షంగా స్పందించి ఆ యా వివరాలు 'క్రైస్తవనాడు'కి తెలపడానికి చాలామంది నామోషి లేక మొహమాట పడుతున్నట్లు మా వినికిడికొచ్చింది. దేవుని వాక్యం దగ్గర ఎవరూ ఆ విధంగా తలచే అవసరమే ఉండకూడదు. కాబట్టి ఇవపైనైనా ప్రశ్నలకు జవాబులిచ్చేందుకు సంకోచించవలదని కోరుతున్నాం. ఇవ్వబడిన జవాబులపైనైనా కనీసం మీ స్పందన తెలపాలన్నది మా కోరిక. తద్వారా దేవుని వాక్యపు లోతుల్లోగల మర్మగర్భపు విషయాలనేకం అందరికీ తేటతెల్లం కాగలవన్నది గమనించండి.**



బిషప్ జాన్ దేవదాస్
హైద్రాబాద్

"నూతన నిబంధన" – 1) సూదిబెజ్జము అనగానేమి?

"పాత నిబంధన" – 2) కోరేషు తల్లిదండ్రులెవరు?

"నూతన నిబంధన" –3) లూకా 15:11లో 'తప్పిపోయిన కుమారుడు' ఉపమానములో ఇద్దరు కుమారులుగలరు. వారిలోపెద్ద కుమారుడు ఎవరు? చిన్న కుమారుడు ఎవరు?

"పాత నిబంధన" – 4) దావీదు మహారాజు తల్లి పేరేమి?

వీటి జవాబులు వచ్చే సంచికలో!

# ఎవరైనా మీ గ్రంథంలో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి.. అంతేగాని, మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!

**మ**న కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆ యా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! పరిశుద్ధ గ్రంథంలో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు?పరిశుద్ధ గ్రంథం చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదన్నదే మా ఆకాంక్ష. అందుకోసమే పరిశుద్ధ గ్రంథంలో గల అనేక సంగతులను వివరించుటకై 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ బహుసంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. **'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి'** అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. పరిశుద్ధ గ్రంథం చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'

– బ్రదర్ వైకెయార్.



# 'కరుణా సంపన్నుడు'

**(మొదటిపేజీ తరువాయి)** యేసుని గురించి వ్రాయబడిన సువార్తలు ఆనాడు ఆ యా సంగతులను విన్నవారు, చూచిన వారిచే వ్రాయబడ్డాయి. అవి అసంబద్ధాలు.. కల్పితాలైతే ఆ తర్వాతి జనాంగాలే వాటిలోగల తప్పులు పట్టేవారన్నది నిఖార్సైన నిజం. ఆనాటి నుంచి నేటి వరకు ఎన్ని తరాలు గడచినా ఆ సువార్తల్లోగల సత్యాలను కాదనజాలకున్నారు. మనుషుల జ్ఞానం పెరుగుతున్న కొలదీ అంతకు ముందున్న.. చెప్పబడిన.. రాయబడిన వాటిని సులువుగానే విమర్శించగలుగుట చూడగలుగుతున్నాం. అంతెందుకు మనం రాసిన వాటినే మరికొన్నేళ్ల తర్వాత చూస్తే అందు సరిచేయాల్సిన వెన్నో కనబడక మానవు. కనీసం కొన్నైనా అలా రాయకుండా ఇలా రాసుంటే బావున్ను.. లేక ఇంకా ఇలా రాసుంటే బావున్నని అనిపిస్తుంది. ఈ అనుభవం దర్శకుల్లోను, రచయితల్లోను.. అలాంటి వృత్తి కలిగిన వారిలోను పుష్కలంగానే ఉంటుంది. అందుక్కారణం – దినదినానికి మన జ్ఞానం వికసించుటే అంటారు విజ్ఞులు. మరి అలాంటప్పుడు యేసు జీవించిన కాలంలో ఉన్నవారు, ఆయన తదనంతర తరంలో పుట్టిన వారు రాసిన వాటిలో మార్పులు చేర్పులు జరగాలి. కాని, జరగలేదంటారు పరిశుద్ధ గ్రంథ పండితులు. అలాగే వాటిలో తప్పులు ఎంచాలి. నాటి నుంచి నేటి వరకు వాటిలో నిరూపణకు నిలబడే తప్పులు చూపే వారు లేరన్నదానికి చరిత్రే సాక్ష్యం. పోనీ మన తరంలోవారైనా వాటియందు దృష్టి సారించి తెలపవచ్చు. ఇంతటి సాక్ష్యం కలిగిన ఆ నాలుగు సువార్తలు యేసుని గురించి తెలియజేసింది ఆయన 'కరుణా సంపన్నుడు' అని!

దేవుడు మనకు అగుపడని వారు. అగుపడని వానిని ఎన్ని గుణలక్షణాలతోనైనా పొగడవచ్చు. దేవుడు అలాంటి వారైతే ఆయన సృష్టి లేక పిల్లలమని చెప్పబడే మనమెందుకు ఇలా తగలడ్డాం అన్నదీ ఈ లోకాన వినిపించే ప్రశ్నే! దానికి దేవుడిచ్చిన జవాబే యేసు జీవితం. ఆయన ఉనికిని నాడున్న జనాంగం ఎరిగినప్పట్నుంచి కడవరకు ఆయన బతుకున కరుణ సుసంపన్నం. అది నాటి జనాంగానికి చూచే భాగ్యం కలిగింది. మనకిప్పుడు చదివే భాగ్యం కలిగింది. ఇతరులకు తెలిపే భాగ్యం క్రైస్తవులందరికీ దక్కింది. అందుకు దేవునికి స్తోత్రము.

యేసుని గురించి వ్రాయబడినట్లు ఈ లోకాన మరెవరి గురించీ వ్రాయబడినట్లు దాఖలాలు లేవు. అందుకు చరిత్రలో ఆధారాలూ లేవంటారు పరిశోధకులైన పరిశుద్ధ గ్రంథ పండితులు. పుట్టుక ముందునుంచీ.. మరణం తర్వాత జరిగే సంభవాలను గురించీ ఓ వ్యక్తి గురించి వ్రాయబడింది చరిత్రలో ఉందంటే అది కేవలం యేసుక్రీస్తు గురించేనన్నది 'సత్య'దూరంగాదు. అట్టి కరుణా సంపన్నుడు, దేవునికి ప్రతి రూపంగా ఇలలో జీవించిన యేసుక్రీస్తుని ప్రకటించు మా బతుకులెంత ధన్యములోగదా అన్పిస్తుంది క్రైస్తవులైన వారికి! అలా అన్పించని వారు.. ఆయన చూపిన మాదిరిని అనుసరించుటకు ప్రయత్నించని వారు క్రైస్తవులు కారు.. కాలేరు!! కరుణా సంపన్నుడు అని అగోచరుడైన దేవుని గురించి చెప్పిన పరిశుద్ధ గ్రంథం గోచరుడైన యేసుని క్రీస్తుని లోకానికి కరుణా సంపన్నునిగా చూపింది. ఆ యా విషయాలను చదివి గ్రహిస్తే చాలు.. ఆ సంగతి బయల్పడుతుంది. అందుకు రుజువుగా ఆ నాడు వ్రాయబడిన దేవుని మాట ఇలా సాక్ష్యమిస్తుంది.. దేవుడు (సర్వలోకులకు తండ్రి) క్రీస్తు ననుసరించు వారిని ఏ విధంగా కృపచేత రక్షించారోనన్నది ఈ క్రింది వాక్యం తెలుపుతుంది.

**మీ అపరాధములచేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన (దేవుడు) మిమ్మును క్రీస్తుతో కూడ బ్రతికించెను. .... యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనందరమును శరీరముయొక్కయు మనస్సు యొక్కయు ఇచ్ఛలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి. అయినను దేవుడు కరుణా సంపనున్నడైయుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సహా, క్రీస్తుతో కూడ బ్రతికించెను (ఎఫెసీ 2:1-5).**

దేవుడు సర్వలోకులకు తండ్రియని పరిశుద్ధ గ్రంథం ద్వారా యేసు మరోసారి ప్రపంచానికి చాటారు. ఆ దేవునికి నీవు నేను అను బేధం లేదు. మనం కూడా యేసులాగే ఆయన బిడ్డలం. ఆయనలానే జీవించాల్సిన వారం. కాని, మనం చేసిన అపరాధములే మనల్ని అలా జీవించనివ్వట్లేదని గమనించుకోవాలి. అందువల్ల దేవునిలా జీవించుట మనకు తగును అన్నది నిరూపించుటకే యేసు భువిపై మనవలే నడయాడారు. మాదిరికర జీవితాన్ని సాక్ష్యముంచిపోయారు. ఆత్మరూపుడై సదాకాలము తన వారికి.. నమ్మినవారికి.. ఇకపై నమ్మబోవువారికి తోడుంటానని వాగ్దానం చేసారు. ఆ వాగ్దానాన్ని నెరవేరుస్తుంటూనే ఉన్నారు. అందుకు సాక్ష్యంగానే నేడీలోకాన కరడుగట్టిన హంతకులు తీవ్రవాదులు, ఫాక్షనిస్టులు, దొంగలు.. అలా మరెందరో తమ బతుకున మార్పు చూపుతున్నారు. ఇతరులకు తమలోగల కరుణనూ కనబర్చుతున్నారు. అట్టి వారందరూ మాదిరిగా తీసుకున్నది యేసు జీవితాన్నే. అదే వారికో కొత్త జీవితాన్నిచ్చింది.. ఇస్తుంది. ఇస్తూనే ఉంటుంది. లోకాన తన్ను నమ్మిన వారందరి బతుకుల్లో అట్టి మార్పు చూపేందుకు కారణభూతుడైన యేసును లోకానికి పంపిన తండ్రియైన దేవుడు కరుణా సంపన్నుడు. అగోచరుడైన ఆ దేవున్ని తన శరీరంతో.. లోకానికి గోచరింపజేసిన యేసు మాత్రమే కరుణకు సింబల్‌గా లోకస్తులకు కనబడుట ఆలోచించాల్సిన అంశం. కరుణ అనగానే లోకాన ఠకుక్కన గుర్తొచ్చే పేరు యేసుక్రీస్తు. అది క్రైస్తవులకు భయం కలిగి జీవించేట్లు చేయాలి. మన వలన ఆయన దూషింపబడకుండేట్లు జీవించడమే క్రైస్తవజీవితం. అట్టి భయభక్తులతో జీవించే ప్రతివారు తమ బ్రతుకునా కరుణను నిలువెల్లా కనబర్చగలరు. అందరూ అలానే ఉండాలన్నది తండ్రియైన దేవుని ఆశ. ఆ ఆశను తీర్చేందుకు మనవంతు ప్రయత్నం మనం నిరంతరం చేస్తూనే ఉండాలి. అందుకు తగు విధమైన సహాయం చేస్తూ మనల్ని నిరంతరం కాచి కాపాడుట దేవునికి తగును. అట్టి దేవునికి స్తోత్రము.

# ప్రేమ పరిమళం వెదజల్లే విశ్వాసులుగా ఉందాం



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

**రాబందులు, రామచిలుకలు కూడా ఆకాశంలో విహరించే పక్షులే! ఎటొచ్చి వాటి దృష్టిలోనే చాలా తేడా ఉంటుంది. రాబందులు మృత దేహాల కోసం, రామచిలుకలు మధుర ఫలాల కోసం చూస్తాయి. చివరికి ఏవి కోరుకుంటాయో వాటినే అవి పొందుతాయి. పాపాన్ని ప్రేమిస్తే జీవితం నిండా పాప దుర్గంధమే ఉంటుంది. ప్రభువును ప్రేమిస్తే ప్రభువు ప్రేమ తాలూకు పరిమళమే జీవితంలో పరివ్యాప్తిచెంది ఉంటుంది.**

**దైవజనుడైన మోషేది పరిమళ భరతమైన సాక్ష్య జీవితం. అతడు నా ఇల్లంతటిలో నమ్మకమైనవాడు అంటూ దేవుడే స్వయంగా మోషేను మెచ్చుకున్నాడు (సంఖ్యా 12:6). దేవుని మాట జవదాటకుండా సంపూర్ణ విధేయతతో పరిచర్యను సాగించిన అసమాన దైవజనుడు మోషే. లక్షలాది మంది ఇశ్రాయేలీయులను ఈజిప్టు బానిసత్వం నుండి విడిపించి కనాను దేశానికి చేర్చే క్రమంలో నలభై ఏళ్ళపాటు భయంకరమైన అరణ్యంలో స్వభావరిత్యా తిరుగుబాటుదారులు, దేవునికి అవిధేయులూ అయిన ఇశ్రాయేలీయులకు మోషే అందించిన నాయకత్వం తిరుగులేనిది. నాయకుడుగా మోషే సాధించిన విజయాల వెనుక రహస్యం దేవుడంటే ఆయనకున్న అచంచల విశ్వాసమే. లేకపోతే వారి ప్రయాణం ఒక్క అడుగు కూడా ముందుకు సాగి ఉండేది కాదు. ఎటుచూసినా ముళ్ళతుప్పలు, ఇసుకతిన్నెలు తప్ప మరొకటి కానరాని ఆ ఎడారిలో అన్ని లక్షల మందికి ప్రతిరోజూ కనీసం 1500 టన్నుల ఆహారాన్ని మోషే సమకూర్చి పెట్టాలి. అంత ఆహారాన్ని వారుండే స్థలానికి తీసుకురావడానికి ఒక్కొక్కటీ కనీసం మైలు పొడవుండే రెండు సరుకు రవాణా రైళ్ళు రోజూ కావాలి. ఆ ఆహార దినుసుల్ని వండుకోవడానికి ప్రజలకు రోజుకు ఆయన 400 టన్నుల వంట చెరుకు సరఫరా చేయాలి. అది తీసుకురావటానికి మరిన్ని రైళ్ళు కావాలి. ఇకపోతే కేవలం తాగడానికి, కొన్ని గిన్నెలు కడుక్కోవడానికే రోజుకు కనీసం ఒక కోటి గ్యాలన్ల నీరు కావాలి. ఈ నీటి సరఫరాకు రోజూ మరో 180 రైళ్ళు కావాలి. ఇంకా దుస్తులు, మందులు, పాదరక్షలు, శత్రువులెదురైతే వారితో పోరాడేందుకు ఆయుధాలు, దీపాలు, పశువులకు మేత... వీటన్నింటిని గురించి ఆలోచన చేయవలసి వస్తే వారి ప్రయాణం అసలు ముందుకు సాగేదా? అయితే 'అదంతా దేవుడు చూసుకుంటాడు' అన్న విశ్వాసంతోనే మోషే తన ప్రజలను 40ఏళ్ళపాటు విజయవంతంగా నడిపించాడు. మోషే విశ్వసించినట్టే ఆ అవసరాలన్నీ దేవుడు చూసుకున్నాడు కూడా!!**

**అలాంటి మోషేలు ఈ రోజున క్రైస్తవ సమాజంలో ఎందుకు కరువయ్యారు? అన్న ప్రశ్న నిజవిశ్వాసుల మనసుల్లో ఉంది. ఎందుకంటే దేవుణ్ణి సంపూర్ణంగా విశ్వసించి, దేవునికోసం అన్నీ వదులుకోవడానికి సిద్ధపడిన మోషే తరం అంతరించిపోయి, దేవుణ్ణి కాకుండా సొంత ప్రతిభను, మాటకారితనాన్ని, లోకపాలకులను నమ్ముకుని, దేవుణ్ణి అడ్డం పెట్టుకుని అన్నీ సంపాదించుకునే సేవకులు చలామణిలో ఉన్న కాలమిది. పరిచర్యలో పది మందీ పాల్గొంటే వాళ్లందర్నీ పక్కకు తప్పించి ఇదంతా నేనే సొంతంగా చేశానంటూ తమ వీపు తామే చరుచుకునే మోసపూరిత సేవకులు జమానా ఇది. రాబందుల్లాగా వారిది కళేబరాల కోసం వెదికే జీవితం. దుర్గంధపూరిత జీవితంతో నిమిత్తం లేకుండా మనం మాత్రం పరిమళాలు వెదజల్లే విశ్వాసులముగా ఉందాం. దేవునికి మహిమ తీసుకువద్దాం.**

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**"సేవకులంటే - ఒక సమూహాన్ని నడిపిస్తున్న నాయకులు.**
**మరొక సమూహాన్ని దేవుని యొద్దకు నడిపే కర్తలు"** అంటూ పాస్టర్ ఎ.రాజ్‌కుమార్ విశాఖలో ఓ పాస్టర్స్ ఫెలోషిప్‌లో మాట్లాడుతూ అనేక చట్ట సంబంధ విషయాలనూ సేవకులకు తెలిపారు. వారు అడ్వకేట్‌గానూ సేవలందిస్తున్నారు. నాటి ప్రసంగంలో వారు చేసిన సూచనలు ప్రస్తుత పరిస్థితుల్లో క్రైస్తవ సేవా పరిచర్యలకు ఎంతో ఉపకరిస్తాయని సేవకులు నాడు భావించారు. ఆ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందించగలం. చట్టప్రకారం సేవ జరిగించేందుకు అవసరమైన సంగతులను 'క్రైస్తవనాడు' అందిస్తూనే ఉంటుంది. కాబట్టి 'క్రైస్తవనాడు' పేపర్లను మిస్సవకుండా చదవాలని పాఠకులను ఈ సందర్భానా కోరుతున్నాం **– ఎడిటర్.**

**'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం.**

- బ్రదర్ వైకెయార్

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513


**ANDHRA PRADESH :** **CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** **CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

**ఎందుకు?! :**

**'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# పక్షపాతం



## దేవునికి పక్షపాతము లేదు ★

**లో**కంలో ప్రతి నిత్యం ఎదో ఓ రూపేణా లేక ఎవరో ఒకరి నోటంట 'పక్షపాతం' అన్నది కన్పడుతుంది.. విన్పడుతుంది! అందుక్కారణాలు అనేకం. వాటిని వివరించినా, విశ్లేషించినా తగువులాటే. అందువల్ల ఆయా విషయాల జోలికెళ్లట్లే! మన జీవనంలో మనమూ పక్షపాతం చూపిన సందర్భాలు లేవనలేము. ఆధ్యాత్మికంగా బోధలు చేసే వారుగాని, వారికి వీరభక్తులుగా చలామణి అయ్యేవారు గాని 'పక్షపాతం' అన్న పదానికి దూరంగానే ఉండాలి. ఎందుకంటే 'దేవుడు పక్షపాతి కాడు' కాబట్టి. మరి పక్షపాతి కాని దేవుని గురించి బోధించిన వారైనా, వారిని వెంబడించిన వారైనా 'పక్షపాతం' చూపెడితే వారినేమనాలి? వారి భోధనలు, క్రియలు ఏంగావాలి? అసలు అలాంటి వారు ఆధ్యాత్మికులమని చెప్పుకోవచ్చా? ఆలోచించాలి! స్వనీతి జూపబూనేవారందరూ పక్షపాతానికి లోనైన వారేనన్నది 'సత్య'దూరంగాదు. 'పక్షపాతం' ఏకోశానా లేని దేవుని తెలిపేవారు కచ్చితంగా ఆలాగే జీవించాలి. అట్టివారి బోధనలే సమాజాన్ని మేల్కొల్పగలవు.. ఉద్ధరించగలవు. తద్విరుద్ధంగా ఎవరున్నా వారు చెప్పే, చేసే, చూపే ప్రతిదాంట్లో పక్షపాతం కానరాకమానదు! ఏమంటారు? 'పక్షపాతం' లేకుండా మనం జీవించాలంటే దేవుని జ్ఞానము (పై నుండి వచ్చు జ్ఞానము) కలిగి ఉండాలి. ఆ జ్ఞానము 'పక్షపాతమైనను, వేషధారణయైనను లేనిదియునై యున్నదని' పరిశుద్ధ గ్రంథం భరోసానిస్తుంది.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

సవరణ : సెప్టెంబర్ 1-15 పేపర్లో "సత్యవాక్యపోరాటంలో 'తొలి' పేపరు" అని అచ్చయింది. అది 2వ, పేపరు అని పాఠకులు చదువుకోమనవి. పొరపాటుకు చింతిస్తున్నాం.

**ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★**

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేవునికి సాటి ఎవరు!

టెక్నాలజీ అభివృద్ధికి ఆధారం ప్రకృతే! ప్రకృతిలో అనేక పదార్థాలను ఉపయోగించుకుంటూ టెక్నాలజీని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే ప్రకృతిలో ఉన్న జీవులను చూచి మరికొన్ని ఆవిష్కరణలు చేసారనీ మనకు తెలుసు. ఉదాహరణకు తూనీగను చూచి హెలీకాప్టర్‌ను, రోకలిబండిని చూచి రైలును ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఏవి ఆవిష్కరించినా ముడిసరుకు ప్రకృతినుండే స్వీకరించబడిందన్నది నిజం.

ఆవిష్కరింపబడుచున్నవి ప్రకృతిలో కొన్నింటిని చూచుట లేక ఉపయోగించుట వలన మాత్రమే. అంటే దేన్నైనా ఆవిష్కరించేటప్పుడు అది ప్రకృతిలోగల ఏదో ఓ దానికి నఖలుగానే కన్పడుతుంది. దేవుడు ఈ సర్వసృష్టిని చేయుటకు మాదిరిగా దేన్ని తీసుకొని ఉంటారోనన్నది ఓ ప్రశ్నే. దానికి జవాబు దొరికే ఏకైక చోటు పరిశుద్ధ గ్రంథం అనే ఓ చిన్న పుస్తకం. కాని అందున్న సంగతులు అనంతం. పరిశోధించువారికి అవి ఆశ్చర్యానందాలు కల్గిస్తాయన్నది నిర్వివాదం.అందువల్ల దేవుని గూర్చి తెలుసుకోగోరువారు తప్పనిసరిగా పరిశుద్ధ గ్రంథంను చదివి ధ్యానించాల్సిందే. అందులో ఆయన మనస్సుంది. మనుష్యులకు ఆయన మహిమేంటో తెలియజేసే ఒకే ఒక గ్రంథం పరిశుద్ధ గ్రంథాన్ని కలిగుండుట, తద్వారా దేవున్ని, ఆయన కుమారుని ఎరుగుట మన భాగ్యం.

ఇక వివరణలోకి వెళ్దాం...

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు ★**

పై వాక్యంలో ఆయన 'మాత్రమే' అని వ్రాయుటకు కారణం ఇంకెవరూ లేరని, ఆశ్చర్యపోయే కార్యాలు దేవుడు తప్ప మరెవరూ చేయలేరని అర్థం.

**ఆకాశములు దేవుని మహిమను 'వివరించుచున్నవి'**
**అంతరిక్షము ఆయన చేతిపనిని 'ప్రచురపరచుచున్నవి' ★**

వివరించుటకైనా, ప్రచురించుటకైనా జీవం ఉండాలి. నిర్జీవ వస్తువులు వివరించలేవు, ప్రచురించుటా జరుగదు. ఆలోచించాలి!

దేవుని జ్ఞానం గూర్చి ఇటువంటి వచనాలు పరిశుద్ధ గ్రంథంలో కోకొల్లలు. మచ్చుకో రెండు చదివారు. దేవుని గూర్చి ఇలా ధ్యానం చేసుకుంటూపోతే అనేక ఆశ్చర్యకర విషయాలు, అబ్బురపరచే వచనాలు పరిశుద్ధ గ్రంథంలో చదువగలం. అలాగే దేవుడు పరిశుద్ధుడని పరిశుద్ధ గ్రంథం లో మాత్రమే చూడగలం.

**దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం.**

అటువంటి దేవున్ని మనుష్యులతో సమానంగా పాపాల, దోషాల పుట్టగా అనేకులు చిత్రీకరించారు.. ఆ యా పుస్తకాల్లో వివరించారు. అట్టివారినే దేవుళ్లుగా వర్ణించారు..కొలుస్తున్నారు. మనుష్యుల్లా దేవుడే పాపానికి లోబడితే వారిని దేవుడనగలమా? దేవుడే అలా ఉంటే ఇక మనుష్యులు తప్పుచేయరా? చేస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తే అట్టివారి దగ్గర సమాధానం ఉంటుందా? ఆలోచించాలి! పాపాలను బట్టి మనుష్యులకు నరకదండనని అనేకమంది ఆధ్యాత్మిక గ్రంథకర్తలు రకరకాల పుస్తకాల్లో వివరించారు. వారు వివరించినది నిజమైతే ఈ లోకపాపాలకు లొంగిపోయి దేవునిగా పిలువబడుతున్న వారికే ముందుగా నరకదండన వేయాలి కదాయని ఎవరైనా ప్రశ్నిస్తే అవన్నీ దైవలీలల్లో భాగాలని సమర్థించుకోజూచుట వింటున్నాం.. చూస్తున్నాం.

దేవునికి, పాపానికి సంబంధమే లేదని పరిశుద్ధ గ్రంథం ఘంటాపథంగా చెబుతుంది. పాపము సాతాను సంబంధమనీ చెబుతుంది. సర్వోన్నతుడైన దేవున్ని అన్వేషించే శ్రమలేకుండా తన్ను గురించి సుళువుగా తెలుసుకొనేందుకు పరిశుద్ధ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చారు. 'అందుకు దేవునికి స్తోత్రము'. బైబిల్ ద్వారా తెలుసుకున్న విషయాలను ఎదుటివారికి తెలియజేస్తూ ముందుకుసాగాలి. దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం. నేనే ఆ మార్గమన్న యేసుక్రీస్తుని గురించి దైవచిత్తానుసారంగా ఎరుగుటయే వివేకమంటుంది పరిశుద్ధ గ్రంథం. వారికే తండ్రియైన దేవుడు ఆసన్నుడు.

**వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను. ★**

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513**

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.**

4 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
2018 సెప్టెంబర్ 16-30

# దేహవిమోచనము

**ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము దత్తపుత్రత్వము కొరకు అనగా మన దేహముయొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. రోమా 8:23.**

దైవజనుడైన పౌలు ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచినవారు, తమలోతాము మూలుగుచున్నారు అని వ్రాయుచున్నాడు. వారు దేని కొరకు మూలుగుచున్నారు? **దేహము విమోచన కొరకు (Redemption of Body).** దేహవిమోచన అనగా క్షయమైన ఈ శరీరం అక్షయతను ధరించుకొనే అనుభవం. ప్రభువైన యేసుక్రీస్తు మేఘమండలముల మీదికి వచ్చినప్పుడు మనము వధువు సంఘముగా ఆయనతో విందులో పాల్గొనే ఆ ఉన్నతమైన అనుభవం. ఈ లోకములో ఉన్నవారు కూడా మూలుగు చున్నారు. ఎందుకు? జీవితకాలమంతా ప్రయాసపడినా తమకు సంతృప్తి కలుగజేయని లోకసంబంధమైన వాటికొరకు. వారి మూలుగులు, సణుగులు ఆత్మను దుఖపరుస్తాయే గాని, వాటివలన ఏ ప్రయోజనము ఉండదు. **మనోదుఃఖమువలన ఆత్మ నలిగిపోవును కదా!** ఈలాటి సణుగులు, సంశయాల వలననే అరణ్యయాత్రలో ఇశ్రాయేలీయులలో అనేకులు కూలిపోయారు. లోకసంబంధమైనవి నిజమైనవి కావు, అవి శాశ్వతమైనవి కావు. ఈ లోకములో ఉన్నదంతయూ శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవి. **1 యోహాను 2:6.** అయినా నేటి దినాలలో ప్రజలు నిరంతరము నిలుచువాటికొరకు ప్రయాసపడరు గాని, గతించిపోవువాటి కొరకు ఎంతో ప్రయాసపడుట శోచనీయం.

పాఠకులారా! దేవుని ప్రజలు ఆత్మలో మూలుగుచుండుట ద్వారా కలిగే ఆశీర్వాదమేమిటో గమనించండి. దైవజనుడైన పౌలు థెస్సలోనీకయ సంఘాన్ని గూర్చి ఇలా ప్రార్థిస్తున్నాడు. **"మీ ఆత్మయు, మీ జీవమును, మీ శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితము గాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక" 1 థెస్స 5:23** దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున నరుని సృజించాడు కదా! దేవుని మనస్సు కలిగియుండవలసిన నరుడు ఆదిదంపతుల అవిధేయతవలన పాపమునకు దాసుడై, క్రొత్త క్రొత్త పాపాలను కనిపెట్టి తన హృదయములో నింపుకుంటున్నాడు. అందువలననే **"హృదయము మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది" అని యిర్మీయా "వ్యాధికలది"** అని యిర్మీయా భక్తుడు చెప్పుచున్నాడు. అంతమాత్రమే కాక "నరుల హృదయతలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదని చూచాను'' అని దేవుడే చెప్పుచున్నాడు. ఆది. 6:5. ఈ రోజుల్లో మానవుని హృదయస్థితి మరింతగా పాపపు మురికితో నిండియున్నది. అట్టి ఘోరహృదయముతోనే పుణ్యము సంపాదించుకొని, స్వర్గమును చేరవలెనని మానవుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు. **"పాపము పరిహరింపబడకుండా స్వర్గధామము చేరుకొనుట అసాధ్యము"** అయినా అట్టి భక్తినే చేస్తూ నిత్యనరకానికి పాత్రులవుచున్నారు. కొందరు తెలిసి, తెలిసి ఊబిలో దిగి, అనేకులను ఊబిలోనికి దింపుచున్నారు. ఎంత ఘోరమో ఆలోచించండి. మానవ నిర్మాణములో ఆత్మ **(Spirit),** జీవము **(Soul),** శరీరము **(Body)** అనునవి మూడు భాగములు. అలాగే రాబోయే నూతన సృష్టి నూతన అవకాశము, నూతన భూమి, నూతన యెరూషలేము అను మూడు భాగాలుగా ఉంటుంది. ఆత్మ దేవుని సంగతులను గ్రహిస్తుంది; జీవము మానవ సంబంధమైన సంగతులను గ్రహిస్తుంది. శరీరము లౌకిక సంగతులను గూర్చిన స్పృహ కలిగియుంటుంది. ప్రభువు రాకడ వరకు ఆత్మ, జీవము, శరీరము నిందారహితముగా కాపాడుకున్నవారే, ప్రభువు కాపాడునంతగా ఆత్మీయతలో ఎదిగినవారే **కడవరి రక్షణ** లేదా **దేహవిమోచన** పొందగలరని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తుంది. విమోచింప శక్తిలేని భక్తిచేయుట వ్యర్థమని కూడా పౌలు పలుమార్లు హెచ్చరించాడు. కనుకనే **"సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని" బతిమాలుచున్నాడు. రోమా 12:1.**

దేహవిమోచన కొరకు మూలుగుచున్న మనము సాధించునది ఏమిటి? మనము మూలుగుచున్నది మనుజాశలు, లోకాశల నిమిత్తము కాదు గాని, నిత్యరాజ్యము కొరకు మూలుగుచున్నాము. ఆ రాజ్యములో చేరుట వలన ప్రయోజనమేమిటి అని ఆలోచించేవారు లేకపోలేదు. **నిత్యరాజ్యము - అది శాశ్వత రాజ్యము. ఆ రాజ్యమునకు అధిపతి దేవాదిదేవుడే. అక్కడ మరణము ఉండదు, దుఃఖము ఉండదు, వేదన ఉండదు, ఆకలిదప్పులుండవు, శాపగ్రస్తమైనదేదియు ఉండదు. ప్రతివాని కన్నుల భాష్పబిందువులు తుడిచివేయబడతాయి. దేవుని దాసులు ఆయన ముఖదర్శనము చేయుచు యుగయుగములు ఆయనతో జీవిస్తారు. ప్రకటన 21:4, 22:3,4.**

ఎంతటి సంతోషకరమైన శుభవర్తమానమో ఆలోచించండి. కనుక విమోచన దినమువరకు అనగా ఆయన రాకడను తేరిచూచుచు, ఆయనను కలిసికొనుటకు సమర్థులమైయుండాలి.

కొందరు మనము నిత్యము దేహవిమోచన కొరకు మూలుగుచునే యుండవలెయునా? తిరిగి జన్మించాము కదా? నీతిమంతులుముగా తీర్చబడ్డాము కదా? సరిపోదా? అనుకుంటారు. ఈ ప్రశ్నలకు జవాబులను శ్రద్ధగా చదువవలెనని నా విన్నపము.


### 1. తిరిగి జన్మించుట (Regeneration)

ఈ అనుభవము పొందినవారు దేవుని కుటుంబములో సభ్యులౌతారు. "తన్ను ఎందరంగీకరించెదరో వారికందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.'' యోహాను 1:12

### 2. నీతిమంతులుముగా తీర్చబడుట (Justification)

మనము దేవునితో సమాధానము గలవారమై ఆయన సన్నిధిలో నిలిచియుండు స్థితిని తెలియజేయుచున్నది. విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియున్నాము. రోమా 5:1.

### 3. ప్రత్యేకింపబడుట (Sanctification)


బిషప్.ఎం.ఎ.పాల్

దేవుడు మానవుని తన కొరకు, తన ద్వారా పాపమునుండి ప్రత్యేకపరచుకున్నాడు. ఎందుకు? పరిశుద్ధమైన జీవితం అనగా దేవునికి ఇష్టమైన జీవితం జీవించాలని. "పరిశుద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడలేడు'' హెబ్రీ 12:14. పాపమునుండి ప్రత్యేకింపబడుట ద్వారా ఒక వ్యక్తి గుణగణాలు పూర్తిగా మార్పునకు గురి అవుతాయి. అనగా అతడు దేవుని గుణాతిశయములను ప్రత్యక్షపరుస్తాడు.

### 4. దత్తపుత్రాత్మ (Spirit of adoption)

దత్తత స్వీకారం ద్వారా ఒక వ్యక్తి కుటుంబములో నూతన స్థానాన్ని పొందుతాడు. అనగా అతడు "దత్తపుత్రుడవుతాడు, అతడు చట్టపరమైన వారసుడు అవుతాడు.

దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు; అనగా ఆత్మచేత నడిపింపబడువారు దత్తపుత్రాత్మను పొందియున్నారు. రోమా 8:14, 15.

దత్తత ద్వారా కుమారులమైన మనలోనికి నాయనా! తండ్రీ! అని మొరపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు పంపెను. గలతీ 4:6. ప్రియులారా! ఈ ఆత్మ మన పక్షమున విజ్ఞాపనము చేయగా మనము మూలుగుచున్నాము. దత్తపుత్రత్వము పొందలేనప్పుడు దేహవిమోచన అసాధ్యము అని లేఖనములు సెలవిస్తున్నాయి.

### 5. విమోచనము (Redemption)

అత్యున్నతుడైన దేవుని పిల్లలమై, దత్తపుత్రాత్మను పొంది ఆయనకు వారసులమైన మనము; దేహములో నివసించుచున్నంతకాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండి; దేహమును విడిచి పెట్టి ప్రభువునొద్ద నుండుటకు ఇష్టపడుచున్నాము (2 కొరింథి 5:7,8). నిరంతరము దేవుని సన్నిధిలో నివసించాలనే ఆశ మనలను తొందర చేయుచుండగా ధైర్యము గలవారమై దేహవిమోచనము కొరకు కనిపెట్టుచున్నాము. ఇది దత్తపుత్రత్వమునకు క్రియారూపక సాదృశ్యము. కుమారులు, కుమార్తెలు అని పిలువబడుచున్న మనము దేహవిమోచన ద్వారా నిజమైన వారసులమవుదుము. ఇది శుభప్రదమైన నిరీక్షణ. ఇట్టి నిరీక్షణ గలవారమై మనము భక్తిలో ముందుకు సాగాలి.

పాఠకులారా! మనము మూలుగుచున్నది, మూలుగవలసినది దేనికొరకో అర్థమైనది కదా! దైవజనుడైన పౌలు సెలవిచ్చినట్లుగా మనము దత్తపుత్రత్వము కొరకు, తద్వారా పొందబోవు దేహవిమోచనము కొరకు మూలుగుచున్నాము. దేవునికి స్తోత్రం!

ఇప్పటివరకు మనుష్యులే మూలుగుచున్నారు అని మనకు తెలుసు. కానీ సృష్టి యావత్తు మూలుగుచున్నదని రోమా 8:20-22లో చదువగలము. సృష్టిమూలుగుట, ప్రసవవేదన పడుట ఏమిటి? దేనికొరకు? నాశనమునకు లోనైన దాస్యములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదుమను నిరీక్షణ గలదై స్వేచ్ఛగా కాక, దానిని లోబరిచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను గనుక సృష్టియావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచూ ప్రసవవేదన పడుచున్నదని ఎరుగుదుము. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మూలుగుచున్నది. ఆ మూలుగు ఎలా ఉన్నది అంటే ప్రసవవేదనపుడు తల్లి మూలుగు వలె ఉన్నది. దేనికొరకు ఈ ప్రసవవేదన అని అడిగితే, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదుమను నిరీక్షణతో. గమనించారా! కుమారత్వములోని ఉన్నతమైన అనుభవము లోనికి మనము నడిపించబడాలని, సృష్టి యావత్తు మూలుగుచున్నది. ప్రియులారా! మనము ఎంత శ్రేష్టమైన వారమో ఆలోచించండి.

మూలుగుచున్న వారిలో మరియొకరు 'పరిశుద్ధాత్మ దేవుడు'. ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచు, దేవుని చిత్తప్రకారం, పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. రోమా 8:26,27. పరిశుద్ధులు సంపూర్ణులగుట ద్వారా వారు తన మహిమలో ప్రవేశింపవలెనని ఆత్మ విజ్ఞాపన చేయుచున్నాడు. దేవుడు తనను ప్రేమించిన వారిని పిలిచాడు; పిలిచిన వారిని నీతిమంతులనుగా తీర్చాడు; నీతి మంతులనుగా తీర్చిన వారిని మహిమపర్చాడు అని రోమా 8:28,29,30లో వ్రాయబడింది. ఈ మహిమ పరచబడటం అను అనుభవం యేసుక్రీస్తును విశ్వసించిన ప్రతి ఒక్కరి జీవితపు చివరిఘట్టం. అపోస్తలుడైన పౌలు మాకు ఎదురైన శ్రమలను, నిందలను తప్పించుకోవాలని మేము ప్రయత్నించుట లేదుగాని, అగ్నివంటి శ్రమలనైనను భరించుటకు మేము సిద్ధముగా ఉన్నాము. అలాగు సిద్ధపడుటకే మేము మూలుగుచున్నామని సెలవిస్తున్నాడు. సాధారణముగా శ్రమలు తప్పించుకోవాలి గాని, సహించుటవలన ప్రయోజనమేమిటి? అని ఒక వ్యక్తి ప్రశ్న! ప్రియులారా,! యేసుక్రీస్తు దేవుని కుమారుడైయుండి కూడా శ్రమలు సహించి, విధేయత నేర్చుకున్నాడు. శ్రమలు మనకు విధేయత నేర్పుతాయి. అవిధేయత వలన మానవునికి మరణము ఎలా సంప్రాప్తమైందో, విధేయత వలన నిత్యజీవము అనుగ్రహింపబడినది. ఆ నిత్యజీవపు అధిపతి ప్రభువైన యేసుక్రీస్తు. పరిశుద్ధులు శ్రమలకు భయపడక, విసుగక, సహిస్తూ సంపూర్ణులవ్వాలని, అంతమందు వారు మహిమ పర్చబడాలని అనగా నిత్యమహిమలో చేర్చబడాలని పరిశుద్ధాత్ముడు మూలుగుచున్నాడు.

స్నేహితులారా! 'మూలుగుట' అను అనుభవములో ఇమిడియున్న దేవుని ఉన్నతమైన ఆలోచనను గూర్చి చదివారు కదా! మరి మీరు వేటికొరకు, దేనికొరకు మూలుగుచున్నారు? లోకసంబంధమైన వాటికొరకా? నిత్యత్వపు విలువల కొరకా? మీరు దత్తపుత్రత్వము కొరకు, దేహవిమోచన కొరకు, మహిమలో ప్రవేశము కొరకు నిత్యము మూలుగుచుండవలెనని, పరిశుద్ధాత్ముడు మీకు సహాయము చేయవలెనని నా ప్రార్థన.

### ప్రార్థనా ఫార్ములా

లోక రీతిగా మనము పొందిన వాటిని బట్టి స్తుతి చెల్లిస్తాము. ఆత్మీయులైనవారి స్థితి దీనికి భిన్నంగా ఉండాలి. అడిగి, స్తుతించి, పొందుకొని, దేవునిని స్తుతించాలి. అపోస్తలుడైన పౌలు ఇలా వ్రాస్తున్నాడు - దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి'' (ఫిలిప్పీ 4:6). మనము ఏదైనా దేవున్ని అడిగి దానిని బట్టి దేవునికి వందనాలు చెల్లించాలి. దేవుడు మన హృదయ వాంఛలను తీరుస్తాడు. ప్రార్థనకు అనుసంధానమైన స్తుతి దేవుని మీద మనకున్న బలమైన విశ్వాసానికి సూచన. దేవుడు అడుగువాటి నెల్లను దయ చేయువాడు అని నమ్మువారు వెంటనే స్తుతి చెల్లిస్తారు. కాబట్టి అడిగిన వాటిని పొందకముందు ఒక స్తుతి', వాటిని పొందిన తరువాత 'మరొక స్తుతి' చెల్లించాలి.

12 సం॥లు
పూర్తిచేసుకుని 13వ,
సంవత్సరంలో ప్రవేశించిన
'క్రైస్తవనాడు' పేపరుకు
అభినందనలు



పాస్టర్ జె.స్టీవెన్, జీసస్ గ్రేస్ చర్చ్
ఆరిలోవ, విశాఖ - 40.



13వ, సంవత్సరంలోకి
అడుగుపెట్టిన
'క్రైస్తవనాడు' పేపరుకు
శుభాకాంక్షలు

పాస్టర్ విక్టర్ ఐజక్
విజయనగరం



'క్రైస్తవనాడు'
పేపరుకు
శుభాకాంక్షలు

బాబురావు & ఫ్యామిలీ
మురళీనగర్, విశాఖపట్నం.

13వ, సం॥లో
ప్రవేశించిన
'క్రైస్తవనాడు' పేపరుకు
అభినందనలు



బాబురావు & ఫ్యామిలీ
స్టీల్ ప్లాంట్, ఉక్కునగరం, విశాఖపట్నం.

*Congratulations*
*my dear great*
*Editor Rajanna*
*(Y.Kanaka Raju).*



***- Jeevan,*** Real Christian Family Editor,
Gajuwaka, Visakhapatnam.

## బాప్తిస్మము విలువను గ్రహింపలేనివారు!

సంఘాలు మారినప్పుడు, డబ్బులిచ్చే దొరలు మిషనరీలు మారినప్పుడు, యెరూషలేము యాత్రకు వెళ్లినప్పుడు, వివాహ సందర్భాల్లోను, డబ్బుల కోసము, ఇతరేతర అవసరాల కొరకో బాప్తిస్మాలు తీసుకున్నవారు ఎక్కువైపోతున్నారు. అన్నిసార్లు బాప్తిస్మం తీసుకొనుట లేఖన వ్యతిరేకం. అది దేవునిలో భ్రష్టత్వం. ఈ విషయాలు క్రైస్తవుల్లో చర్చలకు దారితీస్తున్నాయి. సత్యమేంటోనన్న వివరణ త్వరలో... చదవండి! చదివించండి!! భ్రష్టులతో శుభమని చెప్పకండి!!! **- బ్రదర్ వైకెయార్**

DOWNLOAD FREE ! 'CHRISTAVANAADU'
App @ GOOGLE PlayStore
Email : christavanaadu@gmail.com






సృష్టికర్త ఐన దేవుడు చాలా మంచివాడని ప్రకటిద్దాం!
క్రీస్తు యొద్ద దేవుని మంచితనాన్ని
నేర్చుకొని, మనుషుల చెడుతనాన్ని
తరమండి... మనుష్యులను తరమబాకండి...
మనుష్యుల మనస్సును దేవుని
మనస్సుగా మార్చబడును...

తెలివి లేనివారికి తెలివిని పుట్టించే యేసు మాటలు
Livebibleministries.com
ద్వారా వినండి & వినిపించండి. దేవుడిచ్చు
నిత్యసంతోషమును కష్టపడి సంపాదించండి!

షేక్ గెర్షోమ్ (క్రైస్తవుడు)
సెల్ : 7396527715

# ప్రకటన గ్రంథము 14

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

**5:5-7** నందు పరలోకమునందలి గొఱ్ఱెపిల్ల గురించి చదువగలము. పరలోకమందలి గొఱ్ఱెపిల్ల గురించి ఇతర భాగములలో కూడ చూడగలము (ప్రకటన 5:5-13, 6:1, 6:16, 7:9-10, 7:14, 7:17, 12:11, 14:1-4, 14:10, 15:3, 17:14, 19:7-9, 21:9, 21:14, 21:22-27, 22:1-3, యోహాను 1:29, 36).

**5:5** నందు యేసుక్రీస్తు యూదా గోత్రపు సింహము అని వ్రాయబడియున్నది. రెండవదిగా యేసుక్రీస్తు దావీదు చిగురు అని వ్రాయబడియున్నది (యెషయా11:1).

**5:5** నందు యేసుక్రీస్తు ఆ గ్రంథమును విప్పుటకు జయము పొందెను అని గ్రహించాలి ఈ జయము యేసుక్రీస్తు తన కలువరి సిలువలో పొందుకొనియున్నాడు (కొలస్సి 2:14-17). జయము అను పదము గ్రహించుటకు ఇతర వేదభాగములు కూడ చదువాలి (లూకా 11:22, యోహాను 16:33, రోమా 3:4, 12:21, 1 యోహాను 2:13-14, 4:4, 5:4-5, ప్రకటన 2:7, 2:11, 2:17, 2:26, 3:5, 3:12, 3:21, 11:7, 12:11, 13:7, 17:14, 21:7).

**5:6** నందు గొఱ్ఱెపిల్ల అనుపదము చదువుచున్నాము. "గొఱ్ఱెపిల్ల" గురించి ప్రకటన గ్రంథములో 27 పర్యాయములు వ్రాయబడియున్నది. ప్రకటన 5:6, 7:17, 19:7, 5:8, 12:11, 19:9, 5:12, 13:8, 21:9, 5:13,13:11, 21:14, 6:1 14:1 21:22 6:16 14:4 21:23 7:9 14:10 21:27 7:10 15:3 22:1 7:14, 17:14,22:3

**5:6** నందు "గొఱ్ఱెపిల్లకు ఏడు కొమ్ములును ఏడు కన్నులు ఉండెను" అని చదువుచున్నాము. ఈ రెండును ఇంగ్లీషు బైబిల్ ప్రకారము దేవుని ఏడు ఆత్మలు అని తదుపరి చదువుచున్నాము. ఏడు ఆత్మలు అనగా అవి పరిశుద్ధాత్ముని ఏడు ఆత్మలను సూచించుచున్నది అని తలంచకూడదు. పరిశుద్ధాత్మునికి మరి ఎన్నో నామములు కలవు. ఎఫెసీ 4:4-6 ప్రకారము పరిశుద్ధాత్ముడు ఒక్కడే. ప్రకటన 4:5 నందు ఏడు దీపములుదేవుని ఏడు ఆత్మలు అయియున్నవి అని చదువుచున్నాము. కనుక ఏడు కొమ్ములు, ఏడు కన్నులు ఏడు ఆత్మలు అన్నియు ఒకే పరిశుద్ధాత్ముని సూచించుచ్చువి. అట్లు పరిశుద్ధాత్ముని పరిపూర్ణత మరియు అతని శక్తి దేవుని సింహాసనము ఎదుట ఉన్నది (4:5) మరియు పరిశుద్ధాత్ముని పరిపూర్ణత మరియు అతని శక్తి గొఱ్ఱెపిల్ల కూడ కలిగి యున్నాడు ప్రకటన 5:6, యోహాను 3:34, యెషయా 11:2, 42:1-7, 61:1-2, అపో.కా. 10:38)

**5:8-10** వచనములలో గొఱ్ఱెపిల్లను నాలుగు జీవులు మరియు 24 గురు పెద్దలు ఆరాధించుట చదువుచున్నాము. ఈ 24గురు పెద్దలు వీణెలు కలిగియుండి క్రొత్త పాట పాడుచున్నారు. ఇంగ్లీషు బైబిల్ ప్రకారము 4 జీవులు కూడ వీణెలు కలిగి యుండి క్రొత్త పాట పాడుచున్నారు. ప్రకటన 14:2-3 ప్రకారము 14,4000 మంది పరిశుద్ధులు వీణెలతో క్రొత్త పాట పాడుచు దేవుని ఆరాధించుచున్నారు. 15:2-4 ప్రకారము లెక్కింపజాలని ప్రజలు వీణెలను కలిగి ఆరాధించుట అనుమతించుచున్నారు. దేవుడు పరలోకమందు వీణెలు కలిగి ఆరాధించుట అనుమతించుచున్నాడు. కనుక నేటి సంఘ ఆరాధనలలో వాయిద్యములు ఉపయోగించకూడదు అన తలంచకూడదు.

**5:8** ప్రకారము 24గురు పెద్దలు మరియు నాలుగు జీవులు కూడ (ఇంగ్లీషు బైబిలు ప్రకారము) ధూపద్రవ్యములతో నిండిన సువర్ణ పాత్రలు కలిగి గొఱ్ఱెపిల్ల యెదుట సాగిలపడిరి. ఇవి పరిశుద్ధుల ప్రార్థనలను సూచించుచున్నవి (కీర్తన 141:2, ప్రకటన 8:4). ఈ నాలుగు జీవులు నిజమైన దేవుని దూతలై యున్నారు. 24గురు పెద్దలు యేసుక్రీస్తు రక్తము ద్వార విమోచింపబడిన మానవులై యున్నారు.

**5:10** నందు "వారు భూలోకమును ఏలుదురు" అని చదువుచున్నాము. అనగా యేసుక్రీస్తు ప్రభువు మరియు పునరుత్థానము పొందిన భక్తులు ఈ భూమిని 1000 సంవత్సరములు పరిపాలించుదురు. ఆ తరువాత ఉన్న నిత్యత్వములో కూడ క్రొత్త భూమిని వారు పరిపాలించుదురు (2:26-27, 11:15, 20:4-10, 22:5, దానియేలు 7:18).

**5:11-14** వచనములలో సృష్టి సర్వమును దేవుని మరియు గొఱ్ఱెపిల్ల అయిన యేసుక్రీస్తు ఆరాధించుటను చూడగలము (ప్రకటన 19:1-10) 5:11 నందు కోట్ల కొలది దూతలు దేవుని ఆరాధించుట చూడగలము (హెబ్రీ 1:4-14, హెబ్రీ 12:22) అయితే నాలుగు జీవులు కూడ దేవునిని మరియు గొఱ్ఱెపిల్లను ఆరాధించుట చూడగలము (4:6-8, 5:6-11). 24గురు పెద్దలు కూడ దేవునిని మరియు గొఱ్ఱెపిల్లను ఆరాధించుచున్నారు (4:4, 5:8-10). దేవుని సింహాసనము యెదుట వేవేల కొలది పరిచారకులు ఉండుట దానియేలు 7:10 లో చదువగలము.

**5:12** ప్రకారము గొఱ్ఱెపిల్ల 7 విధములుగా ప్రశంసనీయుడు అని దూతలు కీర్తించుచున్నారు.
1) శక్తి పొందనర్హుడు (5:12). 2) ఐశ్వర్యము పొంద అర్హుడు (5:12, యోహాను 17:5)
3) జ్ఞానము పొంద అర్హుడు (సర్వ జ్ఞాని ) 5:12. 4) బలము పొంద అర్హుడు 5:12, హెబ్రీ 7:25.
5)ఘనత పొంద అర్హుడు 5:12, హెబ్రీ 1:4. 6) మహిమ పొంద అర్హుడు 5:12, ఫిలిప్పీ 2:9-11.
7) స్తోత్రము పొంద అర్హుడు 5:12-13, 7:12 ఆ తరువాత ప్రతి సృష్టము దేవునిని మరియు గొఱ్ఱెపిల్లను నాలుగు విధములుగా స్తుతించుచున్నారు... (5:13).
1) స్తోత్రము కలుగుగాక (అనగా ఆరాధన) 5:13, 7:10. 2) ఘనత కలుగు గాక (అనగా ప్రఖ్యాతి) 5:13, 1 కొరింథీ 10:13. 3) మహిమ కలుగును గాక (అనగా స్తుతి) 5:13 హెబ్రీ 13:15. 4) ప్రభావము కలుగును గాక (అనగా సర్వశక్తి) 5:13, 19:6.

**5:13** నందు దేవుడు ప్రశంసనీయుడు మరియు గొఱ్ఱెపిల్ల కూడ ప్రశంసనీయుడు. ఇట్లు ప్రకటన గ్రంథమునందు దేవుడు మరియు గొఱ్ఱెపిల్ల కూడ ప్రశంసింపబడుట అనేక చోట్ల చూడగలము (ప్రకటన 1:5-6, 4:9-11, 5:8-14, 7:9-17, 11:15-18, 14:1-5, 15:2-4, 19:1-7). మరియు త్రిత్వమునందలి ఇద్దరు వ్యక్తులను సూచించుట లేదా ముగ్గురు వ్యక్తులను ప్రకటన గ్రంథమునందు 30 చోట్ల చూడగలము... 1:1,2:7,3:20-22, 5:13,12:10, 14:12-13,1:2, 2:17, 4:2, 6:16, 12:17, 20:6, 1:4-5, 2:26-29, 4:5, 7:10, 14:1, 21:22-23, 1:6, 3:5-6, 5:1, 10:5-6, 14:4, 22:1, 1:9, 3:12-13, 5:6-7, 11:15, 14:10, 22:3

## 6 అధ్యాయము

**6:1** నుండి 18:24 వరకు ప్రవక్త అయిన దానియేలు ద్వార చెప్పబడిన 70వ వారము అని గ్రహించాలి (దానియేలు 9:27). వారము అనగా ఏడు అని అర్థము. 70వ వారము అనగా ఇది వరకు 69 వారములు గతించినవి మరి 70వ వారము అనగా మిగతా 7 సంవత్సరములు మిగిలియున్నవి. ఈ 7 సంవత్సరములలోని మొదటి 3 1/2 సంవత్సరములు శ్రమల కాలము చివరి 3 1/2 సంవత్సరములు మహా శ్రమల కాలము.

6:1-9 వరకు వ్రాయబడిన వాక్యములు మొదటి 3 1/2 సంవత్సరములకు చెందినది. మొదటిగా దానియేలు యొక్క 70 వారములు ఏమిటో చూద్దాము.

**దానియేలు యొక్క 70 వారములు :**

1. 70 వారములు అనుమాట దానియేలు 9:24 నందు చదువుచున్నాము. వారము అనగా 7, కనుక 70 వారములు అనగా 70 X 7 = 490. కనుక 70 వారములు అనగా 490 సంవత్సరములు అని అర్థము.
2. దానియేలు 9:24లో చెప్పబడినట్లు తిరుగుబాటు మాన్పుట మొదలగునవి అన్ని సంభవించాలంటే దూత దానియేలుతో చెప్పుచున్నాడు. అనగా యేసుక్రీస్తు 1000 సంవత్సరములు ఏలుటకు ఈ లోకమునకు వస్తాడు. అట్టి రాకడకు 70 వారములు గతించవలెనని దూత దానియేలుతో చెప్పుచున్నాడు. అనగా అట్టి రాకడకు సంభవించుటకు 70 వారములు అనగా 490 సంవత్సరములు గతించవలెను.
3. అయితే ఈ 70 వారములు (490 సంవత్సరములు) ఎప్పటి నుండి ప్రారంభము? దానియేలు 9:25 ప్రకారము యెరూషలేము మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరినది మొదలుకొని 490 సంవత్సరముల కాలము ప్రారంభము. యెరూషలేము మరల కట్టవచ్చునని అనుమతి రాజైన అర్తహషస్త ఇచ్చుట నెహెమ్యా 2 అధ్యాయములో చూడగలము. అది చరిత్ర ప్రకారము క్రీ.పూ.444 సంవత్సరము.
4. ఈ ఆజ్ఞ బయలు దేరినది మొదలుకొని యేసుక్రీస్తు (అభిషిక్తుడగు అధిపతి) వచ్చుటకు 7 వారములు మరియు 62 వారములు పట్టునని గ్రహించాలి (దానియేలు 9:25 ఇంగ్లీషు బైబిలులో చదువండి) యెరూషలేము యొక్క రాచ వీధులను కందకములను 7 వారములలో (49 సంవత్సరములలో) కట్టబడినవి. నెహెమ్యా యెరూషలేము ప్రాకారమును 52 దినములలో కట్టియున్నాడు (నెహెమ్యా 2:1 నుండి 6:19). కాని పట్టణము సంపూర్తిగా కట్టుటకు 49 సంవత్సరములు పట్టినది.
5. యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఎందరు రాజులు ఆజ్ఞలు జారీ చేసారు ?

జ: యెరూషలేమును మరల కట్టించవచ్చునని మూడు పర్యాయములు ఆజ్ఞలు జారీ ఆయెను. మొదటిగా రాజైన కోరేషు ఆజ్ఞలు జారీ చేసాడు. (ఎజ్రా 1:1-4, 3:8, యెషయా 44:28, 45:1-4, 46:11). కోరేషు 9 సంవత్సరములు పారసీక దేశమునకు రాజైయుండెను. అతని తరువాత తన కుమారుడు క్యాంబిసెస్ 7 సంవత్సరములు రాజుగా ఉండినాడు. ఈ క్యాంబిసెస్ రాజుగా ఉన్నప్పుడు యెరూషలేము మందిర నిర్మాణము నిలిచివేయబడెను. (ఎజ్రా4:1-24), ఎజ్రా 4:6 నందు ఈ రాజు క్యాంబిసెస్ పేరు అహష్వేరోషు అని చెప్పబడినది. ఇట్లు అహష్వేరోషు అర్తహషస్త అనునవి రాజులపేర్లు కావు. అవి రాజుల బిరుదులు. అహష్వేరోషు అనగా బలాఢ్యుడు మరియు అర్తహషస్త అనగా గొప్ప రాజు. యెరూషలేమును మరల కట్టించవచ్చునని రెండవసారి రాజైన దర్యావేషు ఆజ్ఞ జారీ చేసియున్నాడని చరిత్ర తెలియ చేయుచున్నది. ఈ రాజైన దర్యావేషు. 35 సంవత్సరములు పరిపాలించాడు. తనకు క్రితము ఉన్న కోరేషు రాజు 18 సంవత్సరముల క్రితము జారీ చేసిన ఆజ్ఞను అమలు పరచవలెనని ఆజ్ఞ ఇచ్చాడు. ఇతని పరిపాలనలోని 6వ సంవత్సరమున యెరూషలేము మందిరము సంపూర్తి చేయబడెను. కాని దానియేలు 9:25 లో చెప్పబడినట్లు యెరూషలేము పట్టణము తిరిగి కట్టబడలేదు. యెరూషలేమును మరల కట్టించవచ్చునని మూడవ సారి రాజైన అర్తహషస్త ఆజ్ఞ జారీ చేసాడు (నెహెమ్యా 2:1 నుండి 6:19). ఇతడు బిసి 464 నుండి 424 వరకు పరిపాలించాడు తన పరిపాలన 20వ సంవత్సరమున అనగా బిసి444 నందు ఇతడు యెరూషలేమును కట్టుకొనుటకు నెహెమ్యా అనుమతిని ఇచ్చాడు. కనుక దానియేలు 9:24 నందు 70 వారములు అనగా 70×7=490 సంవత్సరములు. బిసి 444 నుండి మనము లెక్కించాలి. కనుక యెరూషలేము తిరిగి కట్టించుకొనుటకు ఆజ్ఞ మొదటిగా కోరేషు ఇచ్చాడు. తరువాత 92 సంవత్సరముల పిమ్మట మూడవసారి రాజైన అర్తహషస్త ఆజ్ఞ జారీ చేసాడు. కనుక ఈ చివరి ఆజ్ఞ ఆధారముగా నెహెమ్యా యెరూషలేము ప్రాకారములను 52 దినములలో కట్టియున్నాడు కాని యెరూషలేమును మొత్తముగా కట్టుటకు అప్పటినుండి 7 వారములు (అనగా 49 సంవత్సరములు) పట్టినది.

(15వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# 15. మీ యెముకలు లేతగడ్డివలె బలియును

– యెషయా 66:14

"మీ యెముకలు లేతగడ్డివలె బలియును" అని దేవుని వాగ్దానము. యెముకల సమస్య వచ్చినవారికి ఈ వాగ్దానము విలువ తెలుస్తుంది. మోకాళ్లనొప్పి వచ్చి మోకాలులోని కీలు కిర్రు కిర్రుమని శబ్దము వస్తుంటే డాక్టరు దగ్గరకు వెళతారు. డాక్టర్ నీతో – ఇది ఆస్టియోపోరాసిస్ వ్యాధి తగ్గడము చాలా కష్టము, నీవు పోయినపుడు నీతోపాటు పోవలసిందే అన్నప్పుడు దేవుని వాగ్దానం అర్థమవుతుంది, "నీ యెముకలు లేతగడ్డివలె బలియును" ఇది దేవుడు తన ప్రజలకిచ్చిన వాగ్దానం.

శరీరములో చాలా ప్రాముఖ్యమైన అవయవము యెముకలు దేవుడు స్త్రీని నిర్మించినప్పుడు ఆదామునయొక్క ప్రక్కటెముకను తీసి నిర్మించాడు. కాని ఆధునిక కాలములో వైద్యులు, శాస్త్రజ్ఞులు ఏమంటున్నారంటే యెముకల వ్యాధి స్త్రీలకు వస్తుందంటున్నారు. సాధారణముగా 40 సంవత్సరాలు పైబడిన స్త్రీలందరు దాదాపుగా మోకాళ్ల నొప్పితో, ఆస్టియోపోరాసిస్ అనే వ్యాధితో బాధపడుతుంటారు. ఎందుకంటే స్త్రీ జీవన శైలినిబట్టి ఆమె శరీరములో శక్తిని కోల్పోతుంది. అప్పుడు ఎముకలు చాలా బలహీనమయి పలుచబడిపోతాయి. ఎముక విరిగితే అవి అతకడానికి ఎంతో సమయం పడుతుంది. ఎన్నో నెలలు పడకమీద ఉండాల్సి వస్తుంది. యెముకల నొప్పితో బాధపడే స్త్రీలకందరికీ ఈ వాగ్దానము శుభవార్తే. మీ ఎముకలు లేతగడ్డివలె బలియజేస్తాడు. యెముకలకు శక్తిని, సత్తువ నిచ్చి పుష్టిగా ఉంచుతాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!

**సాక్ష్యం** : వీరభద్రమ్మ అనే సహోదరిని మొదటిసారి నలుగురు వ్యక్తులు మోసుకుంటు మందిరమునకు తెచ్చారు. ఒక మూలకు కుప్పలాగా పడివుంది. కూర్చుంటే లేవడానికి రాదు, లేస్తే కూర్చోవడానికి రాదు. భారీ దేహం మోకాళ్లనొప్పులు. ప్రార్థన కొరకు తెచ్చారు. ప్రభువు నామములో నూనె రాసి ప్రార్థించాను. దేవునికి స్తోత్రం. ఇప్పుడు ఆ సహోదరి ఎముకలలో బలము పొంది చక్కగా నడువగలుగుతుంది. ఆమె పనులు ఆమె చేసికుంటుంది. ఎముకలను బలపరిచే దేవుడు. ఎముకలను లేతగడ్డివలె బలియజేస్తాను అని వాగ్దానము చేసాడు. వాక్యము ధ్యానిస్తున్న నీవు ఈ వ్యాధితో బాధపడుతున్నట్లయితే ఈ వాగ్దానము ఎత్తి ప్రార్థించాలి. స్వస్థత పొందాలి. దేవుని ప్రతి వాగ్దానముకూడ షరతులతో కూడినది. దేవుని మాట వినకుంటే ఏ వాగ్దానం మనలో నెరవేరదు. దేవుని మాట వినకుంటే ఏ వాగ్దానం మనలో నెరవేరదు. దేవుని మాట వింటే ఆరోగ్యము నిస్తాడు. ఎండిన యెముకలను జీవింపజేస్తాడు.

యెహెజ్కేలు ప్రవక్తను దైవాత్మ ఎండిన యెముకల లోయలోకి తీసుకొని వెళ్లి – ప్రవచనమెత్తి ఎండిన యెముకలతో మాట్లాడమంటాడు.

**"యెహోవా హస్తము నామీదికి వచ్చెను. నేను ఆత్మవశుడనైయుండగా యెహోవా నన్ను తోడుకొనిపోయి యెముకలతో నిండియున్న యొక లోయలో నన్ను దింపెను. ఆయన వాటిమధ్య నన్ను ఇటు అటు నడిపించుచుండగా యెముకలనేకములు ఆ లోయలో కనబడెను, అవి కేవలము ఎండిపోయినవి. ఆయన – నరపుత్రుడా, యెండిపోయిన యీ యెముకలు బ్రదుకగలవా? అని నన్నడుగగా – ప్రభువా యెహోవా అది నీకే తెలియునని నేనంటిని. అందుకాయన – ప్రవచనమెత్తి యెండిపోయిన యీ యెముకలతో ఇట్లనుము – ఎండిపోయిన యెముకలారా, యెహోవా మాట ఆలకించుడి. ఈ యెముకలకు ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా – మీరు బ్రదుకునట్లు నేను మీలోనికి జీవాత్మను రప్పించుచున్నాను; చర్మము కప్పి మీకు నరములనిచ్చి మీ మీద మాంసము పాదిగి చర్మము మీమీద కప్పెదను; మీలో జీవాత్మనుంచగా మీరు బ్రదుకుదురు; అప్పుడు నేను ప్రవచించుచుండగా గడగడమనుధ్వని యొకటి పుట్టెను; అప్పుడు ఎముకలు ఒకదానితో ఒకటి కలిసికొనెను. నేను చూచుచుండగా నరములును మాంసమును వాటిమీదికి వచ్చెను, వాటిపైన చర్మము కప్పెను, అయితే వాటిలో జీవాత్మ ఎంతమాత్రమును లేకపోయెను. అప్పుడు ఆయన – నరపుత్రుడా; జీవాత్మవచ్చునట్లు ప్రవచించి ఇట్లనుము – ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా – జీవాత్మవచ్చునట్లు ప్రవచించి ఇట్లనుము – ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా – జీవాత్మ, నలుదిక్కులనుండి వచ్చి హతులైన వీరు బ్రదుకునట్లు వారి మీద ఊపిరి విడువుము. ఆయన నా కాజ్ఞాపించినట్లు నేను ప్రవచింపగా జీవాత్మ వారిలోనికి వచ్చెను; వారు సజీవులై లేచి లెక్కింప శక్యముకాని మహాసైన్యమై నిలిచిరి."** – యెహెజ్కేలు 37:1–10



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

ఎండిన ఎముకలను కుక్క కూడ వాసన చూడదు. అలాంటి ఎందుకూ పనికిరాని యెండిపోయిన ఎముకలను దేవుడు గొప్ప సైన్యముగా మార్చాడు. హల్లెలూయ! పై వాక్య భాగమును ఆత్మీయ అర్థములో తీసికుంటే – జీవితములో ఓడిపోయినప్పుడు, మోసపోయినప్పుడు, భయంకరమైన అవమానమును ఎదుర్కొనినప్పుడు శరీరములోని రక్తమాంసములు క్షీణించిపోయినట్లు ఎముకలలో సత్తువ తగ్గిపోయి నట్లనిపిస్తుంది. బలము ఎండిపోయి చిల్లపెంకువలె అయినట్లు అనిపిస్తుంది. అలాంటి బలహీన సమయములో బలమైన దేవుని వాగ్దానము – మీ యెముకలు లేతగడ్డివలె బలియును. దేవునికి స్తోత్రం! ఆయన ఎండిన యెముకలకు రక్తమిచ్చి, మాంసమిచ్చి, నరములనిచ్చి, జీవాత్మనిచ్చి, ఎముక ఎముకను పేర్చి మహాసైన్యముగా చేయగలడు. వారిలో ఒంటరియైన వాడిని పదివందలుగా చేయగలడు. యెముకలను బలపరచేవారుంటారు అలాగే యెముకలకు కుళ్లులాంటివారు, యెముకలను నశింపజేసేవారుంటారు.

**"యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము. సిగ్గు తెచ్చునది వాని యెముకలకు కుళ్లు."**

– సామెతలు 12:4

పరిస్థితులు తారుమారయినప్పుడు, ప్రతికూల, విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు యింటి యజమానులు క్రుంగిపోతారు. అట్టి పురుషులకు ధైర్యము చెప్పి దేవుని వాగ్దానములు జ్ఞాపకము చేసి బలపరచే యోగ్యులైన స్త్రీలుంటారు. అలాగే నిరంతరము సూటిపోటి మాటలతో బాధపరుస్తు మనశ్శాంతి లేకుండా చేస్తూ వారి యెముకలకు కుళ్లుగా మారిపోయే స్త్రీలుంటారు. వారి యెముకలను ఎండిపోజేసే స్త్రీలుంటారు. అటువంటి భయంకరమైన స్త్రీలను దేవుడు మార్చగలడు.

**"సంతోషముగల మనస్సు ఆరోగ్యకారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును."**

– సామెత 17:22

సంతోషముగల మనస్సు ఆరోగ్యమిస్తుంది. నలిగిన మనస్సు యెముకలను ఎండిపోజేస్తుంది. మనము అనారోగ్యముతో పడకపట్టి క్షీణిస్తున్నప్పుడు వీరికి ఏదో మనోవ్యాకులము పట్టుకుంది, అందుకే ఇలాగవుతుంది అంటారు. నీవు శారీరకముగా క్షీణిస్తున్నప్పుడు, మరణభయం నిన్ను వెంటాడుతున్నప్పుడు ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించి దేవునిశక్తి పొందాలి. దేవునికి స్తోత్రం!

సంఘ సభురాలు జానకమ్మ మోకాళ్ల నొప్పి, కీళ్ల వాతముతో బాధపడుతు మంచము పట్టినప్పుడు అనేకులు ఆమెను దర్శించి ప్రార్థించారు. భయంకరమైన వ్యాధి. ప్రతి కీలు దగ్గర వాపు వచ్చింది. లేవలేదు కూర్చోలేదు. ఆహారము తీసికోలేదు. ఎంతో చురుకుగా మందిరమునకు వచ్చే ఆమె వ్యాధి చేత పడకపట్టింది. సంఘములో ప్రార్థన చేశాము. దేవుడు స్వస్థపరచాడు. దేవునికి మహిమ. హల్లెలూయ!

సహజముగా స్త్రీలలో వయస్సు పైబడుతుంటే ఇలాంటి వ్యాధులతో బాధపడుతుంటారు. నడువలేక, నిలువలేక కూర్చోలేక ఇబ్బందిపడుతుంటారు. ఇట్టివారందరు దేవుడిచ్చిన వాగ్దానము స్వతంత్రించుకోవాలి. పొందాలి. దేవా, నీవు ఎముకలను బలపరుస్తానని వాగ్దానమిచ్చావు. నేను పూర్తిగా నీకు విధేయుడను, విధేయురాలనవుతాను, నా యెముకలలోనున్న నొప్పిని, బాధను తొలగించుమని ప్రార్థించాలి.

నాకు మోకాళ్లనొప్పి వచ్చినప్పుడు ఇక నా పని అయిపోయింది. నేను నడువలేను అనుకున్నాను. ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించినప్పుడు దేవుడు మహాద్భుతము చేశాడు. నేను చక్కగా నడువగలుగుతున్నాను. దేవునికి స్తోత్రము! హల్లెలూయ! ఏ ట్రీట్మెంట్ తీసికోలేదు. దేవుని మాటలమీద, వాగ్దానములమీద ఆశపెట్టుకున్నాను. డాక్టర్ దగ్గరకు వెళ్లినప్పుడు మోకాలుయొక్క కీలు అరిగిపోయింది. ఆపరేషన్ చేయాలి. లక్షరూపాయల వరకు ఖర్చవుతుంది. గంటల తరబడి నిలబడి దేవుని వాక్యము అందించడము వీలుకాదన్నారు. నేను ఒక శుక్రవారము పూర్తిగా ఉపవాసముండి దేవుని సన్నిధిలో మొక్కాళ్లపెట్టాను. దేవుడు నా మోకాళ్లను ముట్టి స్వస్థపరచాడు. ఉపవాస ప్రార్థనలో 2గంటల సేపు నిలబడి దేవుని వాక్యమందించడానికి దేవుడు శక్తినిచ్చాడు. హల్లెలూయ! బలహీనులను బలపరచే దేవుడు. ఎండిన ఎముకలను బలపరచి జీవింపజేసే గొప్ప దేవుడు. ఈ వాగ్దానము జీవితాంతము పట్టుకోవాలి. దేవుడు తప్పకుండ మన యెముకలను బలపరిచి లేతగడ్డివలె బలియజేస్తాడు.

**"నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు యెహోవాయందు భయభక్తులుగలిగి చెడుతనము విడిచిపెట్టుము అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును నీ యెముకలకు సత్తువయు కలుగును."** – సామెతలు 3:7,8

ఎముకలకు సత్తువ కలుగాలంటే నీలోనున్న చెడుతనము విడిచిపెట్టాలి. నేను జ్ఞానిని గదా అని నీవనుకోకుండ దేవునిమీద ఆయన జ్ఞానముమీద ఆధారపడాలి. యెహోవాయందు భయభక్తులు కలిగియుండటే జ్ఞానమునకు మూలము. చెడు నిన్నెప్పుడూ ఆకర్షిస్తుంది. దానిని విడిచిపెట్టడము అంత సులభమైనది కాదు. ప్రార్థించినప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయము చేస్తాడు. వాగ్దానమిచ్చాడు కదా అని పాపములో జీవిస్తూ, చెడు కార్యములు జరిగిస్తే ఎముకలకు సత్తువరాదు సరికదా ఇంకా క్రుశించిపోతావు జాగ్రత్త! దేవుని ప్రతివాగ్దానము షరతులతో కూడినది. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకోవాలి. అబద్ధాలు ఆడకూడదు, లంచము తీసికొనకూడదు, ఇతరులను మోసగించకూడదు. పరుల సొమ్ము ఆశించకూడదు. వ్యభిచార పాపముంటే విడిచిపెట్టాలి. దేవా, నాలోనున్న చెడుతనము తొలగించి నీ రక్తముతో నన్ను కడిగి పరిశుద్ధపరచుమని పశ్చాత్తాప హృదయముతో ప్రార్థించాలి. అప్పుడు యేసు రక్తము ప్రతి దుర్నీతి నుండి మిమ్మును పవిత్రులుగా చేస్తుంది. పరిశుద్ధ పరుస్తుంది. "మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను నేనే" అని అంటాడు. దేవునికి స్తోత్రం! ప్రార్థన చేయాలి. దేవా, నా హృదయము ఘోరమైన వ్యాధిగలది. ఈ ఘోరమైన వ్యాధివలన నా సర్వ శరీరము అనారోగ్యముపాలయింది. నా చెడుతలంపులు, ఆలోచనలు నాలోనుండి దూరము చేయుమని ప్రార్థించు. నీలోనున్న చెడుతనము విసర్జించినప్పుడు నీ యెముకలకు సత్తువ, నీ దేహమునకు ఆరోగ్యము కలుగుతుంది. చెడుతనము విసర్జించకుంటే ఎంత గొప్ప దైవజనుడు ప్రార్థన చేసినా స్వస్థత లభించదు.

ఈరోజు ప్రభువు మనతో మాట్లాడుతున్నాడు. వ్యర్థమైన వాటన్నిటిని వదలిపెట్టమంటున్నాడు. ఇల్లు శుభ్రముగా ఊడ్చి చెత్తను చెత్తబుట్టలోనే వేస్తాము కాని ఇంట్లో పెట్టుకోము. వీలైనంత త్వరగా చెత్తను తొలగిస్తాము. ప్రొద్దున నిద్రలేవగానే స్త్రీలు చేసే మొదటి పని ఇల్లు వాకిలి శుభ్రపరచుకుంటారు. అంతకంటే ముందు దేవుని సన్నిధిలో కూర్చుని మన హృదయము శుభ్రము చేసికోవాలి. నీ హృదయములోనున్న పాపము చెడుతనము తొలగించుకోవాలి. హృదయము పవిత్రముగా ఉండాలి.

**"నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము. నా వాక్యములకు నీ చెవియొగ్గుము. నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము. నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికినవారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును. నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము."**

– సామెతలు 4:-20-23.

దేవుని మాటలు నీ హృదయములో భద్రపరచుకోవాలి. నీ కన్నులయెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకు. వాటికి చెవియొగ్గి ఆలకించు. వాటి ప్రకారము నీ జీవితము కట్టుకోవాలి. దేవుని వాక్యము దొరికినవారికి జీవము, ఆరోగ్యము కలుగుతుంది. దేవుని మాటలు మన సర్వశరీరమునకు ఆరోగ్యము కలుగజేస్తాయి. నీ కాళ్లను బలపరచి లేడికాళ్లవలె చేస్తుంది. ఎత్తయిన స్థలములో శక్తితో నిలువబెడుతుంది. అందుకే దేవునిలో ఉండేవారు ముసలితనమందు కూడ సారము కలిగి పచ్చగా ఉంటారు. వారు చిగురు పెడుతుంటారు. దైవజనుడైన మోషే నూట ఇరువది సంవత్సరాలు జీవించాడు. అతని శరీరములో సత్తువ తగ్గలేదు. అతనికి దృష్టిమాంధ్యము కలుగలేదని వాక్యము తెలియజేస్తుంది. దేవుని మాట వింటే ఇట్టి ఆశీర్వాదము మనము కూడ పొందుతాము. పాపము చేస్తే ఎముకలు క్షీణించిపోతాయి.

"కుమారులారా, నా మాట ఆలకింపుడి. నేను చెప్పు ఉపదేశమునుండి తొలగకుడి. జారస్త్రీయుండు ఛాయకు పోక నీ మార్గము దానికి దూరముగా చేసికొనుము దాని యింటివాకిటి దగ్గరకు వెళ్లకుము. వెళ్లినయెడల పరులకు నీ యౌవనబలమును క్రూరులకు నీ జీవితకాలమును ఇచ్చివేతువు. నీ ఆస్తివలన పరులు తృప్తిపొందుదురు నీ కష్టార్జితము అన్యుల ఇల్లు చేరును. తుదకు నీ మాంసమును నీ శరీరమును క్షీణించినప్పుడు అయ్యో, ఉపదేశము నేనెట్లు త్రోసివేసితిని? నా హృదయము గద్దింపునెట్లు తృణీకరించెను." – సామెతలు 5:7–12

దేవుడు నీతో మాట్లాడినప్పుడు, ఆయన నిన్ను గద్దించినప్పుడు నీ ప్రవర్తన చక్కబరుచుకోకుంటే చివరకు నీ శరీరము క్షీణించిపోయి మంచము పట్టి మూలిగే రోజులు వస్తాయి జాగ్రత్త! దేవుని మాట వినకుంటే దిక్కుమాలిన దరిద్రుడవవుతావు. పాపము చెడుతనము నీలో ఉంటే ఒప్పుకొని విడిచిపెట్టు. దేవుని కనికరము పొందుతావు. దేవుడు నీ ఎముకలను బలపరచి నీ సర్వశరీరమునకు ఆరోగ్యమిస్తాడు. నీ యెముకలు లేతగడ్డివలె పుష్టిగా బలముగా ఉంటాయి. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!

# దేవుడు - కుటుంబాలకే దేవుడు కట్టడాలకు కాదు!

నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సులువే. ఆయన వల్ల ఇవ్వబడింది ఆయన కోసం, అక్కరలు గల మరనేకుల కోసం ఈ శరీరంలో మనమున్నప్పుడే ఖర్చు చేయాలి. దేవుని ప్రేమించు వారికిది చాలా సులువు. కానీ, లోకాన్ని ప్రేమించు వారికి బహుకష్టం. అట్టి వారే తమకివ్వబడినవెన్నో అనుభవించక అర్ధాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం - వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించేవారు, ధ్యానించేవారూ ఇట్టే గ్రహించగలరు. ఇందుకు సంబంధించినట్లుండే.. మనుషులకు, వస్తువులకు తారతమ్యాలు తెలిపే ఓ మాటను తెలుగు సినిమాలో చూడగలం. సినిమాలని మనలో అనేకులు అవహేళన చేస్తూ తీసిపారేస్తుంటారు. వీళ్లన్నదే నిజమైతే సినిమావాళ్లకున్నపాటి అవగాహన, దైవజ్ఞానం బోధిస్తున్నాన్న అనేకులకు ఉండకపోవుట కడుశోచనీయమే. సినిమాలోనున్న ఆ మాటేంటో చదివేయండి మరి.

**దేవుడు మనుష్యుల్ని ప్రేమించడానికి, వస్తువుల్ని వాడుకోడానికి సృష్టించాడు. కానీ, మనుష్యులు వస్తువుల్ని ప్రేమిస్తున్నారు. మనుష్యుల్ని వాడుకుంటున్నారు.**

'పిల్లజమిందార్ ' చిత్రంలో నటుడు అవసరాల శ్రీనివాస్ చెప్పిన ఈ మాట ఎంతో ఆలోచింపజేస్తుంది కదా! మరి దేవుని జ్ఞానమైన పరిశుద్ధ గ్రంథం ఇంకెంత ఆలోచింపజేస్తుందో గ్రహించాలి. అందుకే మా ఈ వివరణ. - బ్రదర్ వై. కనకరాజు.

LIVING WORD Theological College
Living Word Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad
"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"
- Bishop Dhanraj Kota, Chairman, LWT College.
Offers
Bachelor of Theology
2 Years Residential Course
Qualifications
Born Again & Inter Pass
Contact for
Application & Prospectus
# 101, YMCA Complex, Sarojini Devi Road, Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com
Director : Rev.Dr.Dhanraj Kota
9849272313
PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL


MARANATHA THEOLOGICAL SEMINARY
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరి
హైదరాబాదు - HYDERABAD

Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary
Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam
Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును
M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years
(Accredited by CFNABS - USA)

MTS Students 2016 - 2017
MTS Faculty
MTS Library
* Admissions are in Progress
* అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
* ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు
VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు
Painting Embroidery Computer Tailoring
Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

Download **CHRISTAVANAADU** App @ PlayStore

Visit **CHRISTAVANAADU** Web www.christavanaadu.weebly.com

## మీకు తెలుసా!

- భూమిపై జీవం పుట్టుక క్రీ.పూ. 3500 మిలియన్ సంవత్సరాల క్రిందట జరిగింది.
- భూమిపై ఆవిర్భవించిన మొదటి ప్రాణి సయనో బ్యాక్టీరియా.
- భూమి గుడ్రంగా ఉందని ప్రకటించిన మొదటి శాస్త్రవేత్త అరిస్టాటిల్.
- మనిషి శరీరంలో పెరగని అవయవం కన్ను ఒక్కటే.



Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో.. మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com


They shall become one flesh
Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES
CHRISTIAN MARRIAGE BUREAU SAM KUMAR INTERNATIONAL MINISTRIES
క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం
మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?
అయితే మమ్ములను సంప్రదించండి.
దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.
మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.
మా ప్రత్యేకతలు :
✦ మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
✦ ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
✦ మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
✦ విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత
పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.

SAMKUMAR INTERNATIONAL MINISTRIES
www.samkumar.org.in

## మీకు తెలుసా!

- ప్రపంచ దేశాల్లోకెల్లా ఒక చదరపు మైళ్ల వైశాల్యంలో ఎక్కువ చర్చ్‌లు ఉన్న దేశం జమైకా
- మానవ దేహంలోని అస్థిపంజరంలోని ఎముకల సంఖ్య 206
- వాటికన్ సిటిలో పనిచేసే ఉద్యోగులకు ఇన్‌కంటాక్స్ ఉండదు.
- మనిషి మెదడు సామర్థ్యం 10 టెరాబైట్‌ల పైనే ఉంటుంది.

Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4
NGO CONSULTENCY
Under the Amen Society Patron (NGO)
-: OUR SERVICES / DOCUMENTATIONS :-
1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.
Advt.
Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841

యెహోవా నాకు మహోపకారములు చేసియున్నాడు. నేను ఆయనను కీర్తించెదను (కీర్తనలు 13:5)

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.